3వ పాఠం జనవరి 10-16

# జీవము మరియు మరణము

## సబ్బాతు మధ్యాహ్నము జనవరి 10

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఫిలిప్పీ 1:19, 20; 2కొరింథీ 10:3-6; ఫిలిప్పీ 1:21-24; ఫిలిప్పీ 1:27.**

**కంఠతవచనం: "నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే. చావైతే లాభము" (ఫిలిప్పీ 1:21).**

మరణము అనునది జీవితములో ఒక స్వాభావికమైన భాగమని అనేకమంది తరచుగా మాట్లాడుదురు. అయితే అదొక అబద్ధము. జీవము మరియు మరణము ఈ రెండూ పూర్తిగా వేరువేరు విషయాలు. మరణము అనునది జీవమునకు విరోధి. ఒక ప్రమాదములో నలిగిపోయిన కారు భాగములతో ఒక పేరు మోసిన నూతన కారును నిర్మించరు. పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు. "సాతానును నాశనము చేయుటకు యేసు మరణించెను. సాతానుకు మరణము మీద అధికారమున్నది. అందరము ఒకప్పుడు మరణమంటే భయము చేత బానిసలముగా జీవించాము. అయితే ఇప్పుడు యేసు మరణము మనలను స్వతంత్రులను చేయుచున్నది" (హెబ్రీ 2:14,15).

యేసు కొరకు మరణించుటకు సహితము పౌలు సిద్ధపడెను. భవిష్యత్తులో ఏమి సంభవించనైయున్నదో పౌలుకు తెలుసు. ఇప్పుడు మట్టుకు అతడు చెరసాలలో ఉన్నప్పుడు పౌలు చేయవలసిన ముఖ్యమైన పని ఏమంటే యేసును ఘనపరచవలసి యుంది. సాధ్యమైనంత వరకు ఎందరికి యేసును గూర్చిన శుభవార్తను ప్రకటించగలడో అంతమందికి ప్రకటించుటకు పౌలు కోరుకున్నాడు. బహుశః ఆ కారణము బట్టియే పౌలు అనేక పట్టణాలలో ఉన్న క్రైస్తవ సంఘాలకు పత్రికలను వ్రాసెను. పౌలు తన జీవిత కాలమంతటిలోను ప్రత్యక్షముగా కలుసుకొనలేనట్టి ప్రజలకు మించి బైబిలులో ఉన్న తాను వ్రాసిన పత్రికల ద్వారా చేరుకున్నాడు. యేసును గూర్చి శుభవార్త ప్రకటించాడు.

జీవితము బహు స్వల్పమైనది. మనము పనిచేయగలిగిన సమయములోనే దేవుని రాజ్యమునకు సంబంధించిన పనిని చేయవలసి యున్నది. ఇతరులతో మనము సమాధానము కలిగి జీవించుట చాలా అవసరమని గ్రహించగల్గితిమి. క్రైస్తవ సంఘ సభ్యులముగా మన విశ్వాస సూత్రముల విషయమై ఆమోదమును తెల్పవలసి యున్నాము. ఆ విశ్వాస సూత్రముల యెడల మన అంగీకారమును తెలియపర్చినపుడు క్రైస్తవ సంఘములో సమాధానము కలిగియుంటాము.

ఈ వారము మన పాఠమును చదువనైయుండగా, పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన ప్రకారము సంఘాలలో యేసు కొరకు సమాధానముతో కలిసి పనిచేయుట ఎందువలన అతి ప్రాముఖ్యమో తెలుసుకోవాలి.

– జనవరి 17, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుదము.

**ఆదివారం** **జనవరి 11**

**యేసు ఎక్కువగా ఘనపరచబడునట్లు (ఫిలిప్పీ 1:19,20)**

**ఫిలిప్పీ 1:19,20 చదువుడి. పౌలును న్యాయస్థానము ముందు నిలువబెట్టినపుడు ఏమి సంభవిస్తుందని ఊహించుకొనెను? చెరసాల నుండి విడుదల పొందుట కన్నా ఏది ప్రాముఖ్యమైన విషయమని పౌలు తలంచెను?**

పౌలు తనకు కలిగిన శ్రమలను ఇతర క్రైస్తవులకు కలిగిన అనుభవములతో పోల్చుకొని ఈ విధముగా వ్రాసెను. "వారు క్రీస్తు పరిచారకులా? వెఱ్ఱి వానివలె మాటలాడుచున్నాను. నేనును మరి యెక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసపడితిని. మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని. అపరిమితముగా దెబ్బలు తింటిని. అనేకమారులు ప్రాణాపాయములలో ఉంటిని. యూదులచేత అయిదుమారులు ఒకటి తక్కువ నలుబది దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని. ఒకసారి రాళ్ళతో కొట్టబడితిని. ముమ్మారు ఓడ పగిలి శ్రమపడితిని. ఒక రాత్రింబగళ్ళు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను నదులవలననైన ఆపదలలోను, దొంగల వలనైన ఆపదలలోను, నా స్వజనులవలనైన ఆపదలలోను, అన్యజనులవలన ఆపదలలోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలని ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను కష్టములతోను తరచు జాగరణములతోను ఆకలిదప్పులతోను, తరచుగా ఉపవాసములతోను, చలి, దిగంబరత్వముతోను ఉంటిని. ఇంకను చెప్పవలసినవి అనేకములున్నవి" (2కొరింథి 11:23–27) చివరిగా పౌలు ఈ విషయమును గుర్తు చేస్తున్నాడు. 'ఇవియును గాక సంఘములన్నిటిని గూర్చిన చింతయు కలదు. ఈ భారము దినదినమున నాకు కలుగుచున్నది" (2కొరింథి 11:28).

పౌలు స్థాపించిన క్రైస్తవ సంఘములతో ఏవిధముగా తన సంబంధమును కొనసాగించేవాడు? యేసు కొరకు పౌలు రక్షించిన జనముతో ఏవిధముగా సంబంధము కలిగియుండేవాడు? (1కొరింథి 4:14–16; 1థెస్సలోనిక 2:10,11; గలతీ 4:19 మరియు ఫిలోమోను 10 జవాబుల కొరకు ఈ వాక్యాలు చదువుడి).

మనలను రక్షించుట కొరకు యేసు తనకు కలిగియున్నదంతయు అనుగ్రహించెను. అదేవిధముగా పౌలు కూడా క్రైస్తవ సంఘసభ్యులతో చెప్పుచున్నాడు. “కాబట్టి నాకు కలిగినది యావత్తు మీ ఆత్మలకొరకు బహు సంతోషముగా వ్యయపరచెదను. నన్నును నేను వ్యయపరచుకొందును. నేను మిమ్మును ఎంత ఎక్కువగా ప్రేమించుచున్నానో మీరు నన్ను అంత తక్కువగా ప్రేమింతురా? (2కొరింథి 12:15) యేసు జీవించినట్లు మనము కూడా జీవించినట్లయితే ఇతర ప్రజలు మనలను అంత తక్కువగా ప్రేమిస్తారు. అందువలననే పౌలు మనలను హెచ్చరించుచున్నాడు.

“క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింసపొందుదురు” (2తిమోతి 3:12). “అయితే మన విశ్వాసము నిమిత్తము శ్రమపడుటకు బదులు మనము అంగీకరించినయెడల, మన జీవితములు బైబిలు సత్యమును అంత ఎక్కువ శక్తివంతముగా ప్రచురింతుము” (ఫిలిప్పీ 1:7తో పోల్చి చదువుడి) “పౌలు చెరసాలలో ఉన్నపుడు సహనముతోను మరియు ఉత్సాహముగాను ఉండేవాడు. ఆయన యొక్క ధైర్యము మరియు విశ్వాసము ఒక శక్తి వంతమైన వర్తమానముగా ఉండెడిది ” –ఎలెన్ జి వైట్, అపొస్తలుల కార్యములు, పుట 464.

**సోమవారం** **జనవరి 12**

## మరణించుట ఒక ఆశీర్వాదమే (2కొరింథి 10:3-6)

క్రైస్తవులముగా మనము ప్రపంచ వ్యాప్తముగా మంచి చెడుల మధ్య జరుగుచున్న పోరాటములో భాగస్తులమైయున్నాము. ఈ పోరాటము మన చుట్టూ నిరంతరము సంభవిస్తూనే ఉన్నది. మనలో కూడా ఈ పోరాటము జరుగుచున్నది. మన జీవితములలో ప్రతిదినము జరుగుచున్న ఈ పోరాటములో మన పాత్ర కూడా ఉన్నది. ఆవిధముగా మరణించే దినము వరకు ఈ పోరాటములో భాగస్తులమై యుంటాము.

ఈ యుద్ధమును మనము ఎందుకు చేస్తున్నాము? ఈ యుద్ధములో మనము ఏ ఆయుధములను ఉపయోగిస్తాము? జవాబుల కొరకు 2 కొరింథి 10:3–6 చదువుడి.

మనము ఉపయోగించే మహాశక్తివంతమైన ఆధ్యాత్మిక ఆయుధములు ఏవనగా మంచిచెడులకు సంబంధించిన భావములే ఆయుధములు. మనుష్యులను మోసపుచ్చుటకు సాతానుడు అబద్ధపు భావాలను ఉపయోగిస్తాడు. సాతాను తన ఆయుధములుగా నీచమైన మరియు అసహ్యమైన మాటలను కూడా ఉపయోగిస్తాడు. నమ్మకమును మరియు వాగ్దానమును ఉల్లంఘిస్తాడు. అవమానమును, భయమును మరియు అనేకమైన ఇతర చెడ్డ విషయాలను సాతానుడు తన ఆయుధములుగా ఉపయోగిస్తాడు. ఇతరులను గాయపరచే విధముగా క్రైస్తవులుగా దుర్మార్గపు మాటలను ఉపయోగించకూడదు. పాపపు కార్యాలలో

పాల్గొనకూడదు. క్రైస్తవులమైన మనము మన ఆయుధములుగా ప్రేమ, కనికరము, సమాధానము, సాధు హృదయము, ఓర్పు, సహనము, దయ కలిగి యుండాలి. ఇట్టి ఆయుధములతో పాటు, అన్నిటికన్నా శక్తివంతమైన ఆయుధము మన బైబిలు. జ్ఞానయుక్తముగా బైబిలును వినియోగించుకోవాలి. పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయును (ఎఫెసి 6:17,18) బైబిలు సత్యమును నమ్ముటకు ఎవరికైనను దేవుడు మాత్రమే సహాయపడును. క్రైస్తవులముగా మనకు కేవలము దేవుని యొక్క వర్తమానికులము ఆయన పనిని చేయుటకు ఆయనకు సహాయపడుటకు దేవుడు మనలను ఉపయోగించుకుంటాడు.

**ఫిలిప్పీ 1:21, 22 చదువుడి. ఈ వాక్యముల యొక్క భావమేమిటి? దేవునికిని మరియు సాతానుకును మధ్య జరుగుచున్న ప్రపంచ వ్యాప్తమైన మహా సంఘర్షణను మనము అర్థము చేసుకొనుటకు బైబిలు ఏవిధముగా సహాయపడుతుంది?**

ప్రపంచ వ్యాప్తముగా జరుగుచున్నఈ యుద్దము దేవునికిని మరియు సాతానుకును మధ్య ఒక ఆధ్యాత్మిక యుద్ధమైయున్నది. విభిన్నమైన నమ్మకములు మరియు భావముల మధ్య జరుగుచున్న యుద్ధములో జీవించుచున్నాము. మన కొరకు ఈ యుద్దమును సిలువ యొద్ద జయించెను. మనము యేసుతో జత చేయబడి ఉన్నంత వరకు, ఈ మహా సంఘర్షణలో మనకు అపజయముండదు. ఒకవేళ ఎవరైనను మనలను చంపివేసినను యేసు యొక్క రెండవ రాకడ సమయములో దేవుడు మనలను మృతులలో నుండి లేపును. ఈ భూమి మీద తన జీవితమునకు ఏమి సంభవించినను పౌలు అంగీకరించెను. పౌలు తన జీవితమును దేవునికి సమర్పించుకున్నాడు. పరలోకములోని న్యాయస్థానము యెదుట ప్రభువైన యేసు యొక్క న్యాయాధిపతిగా ఉన్నాడు. దేవుడినే తన జీవితమును గూర్చి మంచి తీర్మానము తీసుకోమని పౌలు తనను తాను దేవునికి అప్పగించుకొనెను. అందుచేత పౌలు తన భవిష్యత్తును గూర్చి ఎటువంటి ఆందోళన చెందలేదు.

మనుష్యులు మనకు ఏమి అచ్చియున్నారో దానికొరకు మనము క్రైస్తవులముగా ఎక్కువ పోరాటమును చేయనవసరములేదు. మనము కేవలం ఏది న్యాయమో దాని కొరకు పోరాడవలసి యున్నది. ప్రతి విషయములో దేవునికి విధేయులైయుండాలి. దుర్మార్గమునకు వ్యతిరేకముగా చేయు యుద్ధములో దేవునికి విధేయత చూపుట ద్వారా విజయము సాధించగలము. యేసే మన మాదిరి. పౌలు ఫిలిప్పీ 2లో వివరముగా మాట్లాడియున్నాడు.

**మంచి చెడుల మధ్య విశ్వ వ్యాప్తముగా జరుగుచున్న యుద్ధము ఇప్పటికిప్పుడు నీ జీవితములో ఎట్లా జరుగుచున్నది? దుష్టత్వమునకు పాపమునకు వ్యతిరేకముగా జరిగే యుద్ధములో యేసు విజయము సాధించెను. ఈ బైబిలు సత్యము నీకెట్టి నిరీక్షణ కల్గిస్తుంది?**

మంగళవారం                                                    జనవరి 13

## దేవుని వాగ్దానములయందు నమ్మకముంచుట (ఫిలిప్పీ 1:21-24)

**ఫిలిప్పీ 1:21-24 చదువుడి. "నా మట్టుకైతే చావైతే లాభము" (ఫిలిప్పీ 1:21) అని పౌలు ఏ అర్ధముతో ఈ మాటలు చెప్పెను?**

అనేకమంది ప్రజలు ఫిలిప్పీ 1:21-24ను అపార్ధము చేసుకుంటున్నారు. ఈ వాక్యములలో పౌలు మరణించిన వారితో సజీవులుగా ఉన్న వారిని పోల్చి మాట్లాడుచున్నాడు. క్రైస్తవుడు యేసు కొరకు జీవిస్తాడు మరియు ఆయన కొరకే మరణిస్తాడు కూడా, మనము యేసు కొరకు మరణిస్తే అది ఇంకా మేలు కరముగా ఉంటుంది. యేసు కొరకు మరణించుటకు సిద్దముగా ఉన్నామని ప్రజలు మనలను చూసినపుడు మన మరణము శక్తివంతమైన వర్తమానమవుతుంది ( ఫిలిప్పీ 1:21).

అయితే పౌలు మరణించినపుడు నేరుగా పరలోకానికి వెళ్ళిపోతాడని ఆయన చెప్పుటలేదు. మనము మరణిస్తే మనకేమి తెలియదు. యేసు వారిని మేల్కొలిపే వరకు మరణించిన వారు సమాధిలోనే విశ్రాంతి స్థితిలో ఉంటారు. (ప్రసంగి 9:5 మరియు యోహాను 5:28,29 చదువుడి). అందువలననే లాజరు మరణించినపుడు యేసు ఈ విధముగా చెప్పెను. "మన స్నేహితుడైన లాజరు నిద్రించుచున్నాడు. అయితే నేను అక్కడికి వెళ్ళి లేపెదను" (యోహాను 11:11).

మనుష్యులు మరణించిన వెంటనే నేరుగా పరలోకమునకు వెళ్ళిన యెడల ఏమవుతుంది? పేదవాడైన లాజరు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 4 దినాలు పరలోకములో లాజరు సంతోషముగా గడిపిన తర్వాత అతనియొద్దకు ఒక దూత వచ్చి, అయ్యా లాజరుగారు మీరు ఈ పరలోకములో చాలా సంతోషముగా ఉన్నారు, అయితే యేసు మిమ్మల్ని భూమిమీదకు తిరిగి వచ్చి వేయమని అడుగుచున్నాడు కాబట్టి, మీరు ఇక్కడ ఉండటానికి వీలులేదు వెళ్ళపోండి అని ఒక చెడ్డ వార్త చేపితే లాజరు పరిస్థితి ఏవిధంగా ఉంటుంది?

ఈ వృత్తాంతము కొంత హాస్యాస్పదంగా వినిపించవచ్చు. అవునా? అయితే మరణించిన వారు నేరుగా పరలోకమునకు వెళ్ళిపోతారనే భావము ఎంత తప్పు అనే విషయాన్ని అర్ధము చేసుకొనుటకు సహాయపడుతుంది. మరణము అనగా ఎటువంటి కలతలు లేని నిద్రతో సమానము. యేసు ఆయన రెండవ రాకడలో ఈవిధమైనట్టి నిద్రలో ఉన్న ఆయనను వెంబడించిన వారిని లేపును. అటు తరువాత యేసును వెంబడించుచు, ఆయన రెండవసారి వచ్చే సమయానికి భూమి మీద సజీవులుగా ఉన్న వారిని వెంట బెట్టుకొని వారిని పరమునకు తీసుకొని వెళ్ళును (1థెస్స 4:16,17) ఇంకా పౌలు ఈ విధముగా

చెప్పుచున్నాడు. “నేనిప్పుడే పానార్పణముగా పోయబడుచున్నాను. నేను వెడలిపోవుకాలము సమీపమైయున్నది” (2తిమోతి 4:6).

“నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానుభవముగలవాడనై, ఆయనను, ఆయన పునరుత్థాన బలమును ఎరుగునిమిత్తమును ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగునిమిత్తమును, ఆ సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను” (ఫిలిప్పీ 3:11) అటు తరువాత దేవుడు పరలోకములో సిద్దపరచిన గృహమునకు ఇతర దేవుని ప్రజలతో పాటు పౌలును కూడా తీసుకొని వెళ్ళును (యోహాను 14:3; 1కొరింథి 2:9).

యేసు కొరకు పౌలు మరణించుటకు సిద్దపడెను. అయితే మరణించుటకంటే బ్రతికియుండుట వల్ల ఫిలిప్పీయులకు మేలు కలుగుతుందని పౌలుకు తెలుసు (ఫిలిప్పి 1:24). యేసు కొరకు జీవించుట మంచిదా? లేక మరణించుట మంచిదా? పౌలు ఫిలిప్పి 1:23లో నేను వెడలిపోయి క్రీస్తుతో నుండాలని ఆశ ఉంది. అది నాకు మేలు అని పౌలు చెప్పెను. ఈ రెండు నిర్ణయాలు మంచిగానే కనిపిస్తున్నవి. (ఫిలిప్పి 1:23).

**బుధవారం** **జనవరి 14**

## అందరు ఒక్క భావముతో బలముగా నిలిచియుండుడి (ఫిలిప్పీ 1:27)

యేసు తన చివరి ప్రార్ధనలో తనయందు విశ్వాసముంచిన అనుచరులు క్రైస్తవ సంఘములో శాంతి సమాధానముతో కలిసి ఉండమని కోరెను. యేసు ఈవిధముగా ప్రార్థించెను. “తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన వారును నాతో కూడ ఉండవలెననియు నీవు నాకు అనుగ్రహించిన నా మహిమను వారు చూడవలెననియు కోరుచున్నాను. జగత్తు పునాది వేయబడక మునుపే నీవు నన్ను ప్రేమించితివి” (యోహాను 17:24) యేసు తండ్రిని ఇంకా ఈవిధముగా ప్రార్థించెను. “నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు. నేను నీ యొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్దుడవైన తండ్రీ, మనము ఏకమైయున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము” (యోహాను 17:11), విశ్వాసులు ఐకమత్యముతో మెలగక పోయిన యెడల ఏమి సంభవిస్తుందో యేసు చెప్పెను. మనము ఒకరితో ఒకరము అంగీకారము తెల్పనియెడల, మన భావములను బట్టి ఒక కారణముగా చూపించి ఇతరులు దేవునిని తిరస్కరించవచ్చును (యోహాను 17లో వ్రాయబడిన యేసు యొక్క ప్రార్ధనలో రెండుసార్లు, విశ్వాసులమైన మనము ఆయనతోను మరియు తండ్రియైన దేవుని తోను జత చేయబడి, ఐక్యపర్చబడి ఉండాలని ప్రార్థించెను. వారితో సమాధానము కలిగి యుండులాగున మనమందరము కలిసి పనిచేయాలని యేసు కోరుచున్నాడు. అప్పుడు “తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి

వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని" (యోహాను 17:21)

"వారియందు నేనును నాయందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి ఏకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడా ప్రేమించితివనియు, లోకము తెలుసుకొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని" (యోహాను 17:23).

**ఫిలిప్పీ 1:27 చదువుడి. ఈ వాక్యమును యోహాను 17:17-19తో పోల్చుడి. క్రైస్తవ సంఘములో సమాధానము ఉండునట్లు మనమేమి చేయవలసి యున్నదని యేసు మరియు పౌలు బోధించారు?**

ఫిలిప్పీ 1:27లో వ్రాయబడిన "ఏకమనస్సు గలవారై" అనే పదము గ్రీకు భాషలో "పొలిటియోమై" అనే పదము వాడబడెను. దాని భావము "దేవుని రాజ్యములో సభ్యునిగా జీవించు" (మత్తయి 5-7లో యేసు కొండ మీద ప్రసంగములో దేవుని పిల్లలము, దేవుని రాజ్యమునకు చెందిన పౌరులము అనే భావమును గూర్చి ఆయన మాట్లాడాడు. దేవుని పిల్లలకు గర్వముండదు. వారు శాంతముగలవారు. పరిశుద్ధ జీవితము జీవించుటకు ఆకలిదప్పులుగలవారు. కనికరము చూపుదురు. వారి హృదయాలు పవిత్రము, నిర్దోషముతో యుండును. శత్రువులను ప్రేమిస్తారు. మీకా 6:8ని చదువుడి.

**తరచుగా సంఘములో పోట్లాటలు గర్వము వల్ల కలుగును. గర్వముతో నిండినపుడు దేవుని ఆత్మ మనలను విడిచి పోవును. గొడవలతో బలహీనపడుదురు. -ఎలెన్ జివైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 5, పుటలు 240,241.**

## గురువారం — జనవరి 15

## భయములేకుండా, ఐక్యముగా ఉన్న ఒక క్రైస్తవ సంఘము ఫిలిప్పీ1:27-30

**ఫిలిప్పీ 1:27-30 చదువుడి. ఒక క్రైస్తవ సంఘముగా, మన సంఘములో ఉన్న సమాధానము ఏకమనస్సు దేవుని శుభవార్తను ఎటువంటి భయము మన హృదయములలో లేకుండా ప్రచురించుటకు ఎట్లు సహాయపడును?**

క్రైస్తవ సంఘములో ఐకమత్యము లేకుండా చేసి సభ్యులలో ఒకరినుండి మరొకరిని వేరు చేయాలనే ప్రణాళిక సాతానుడు ఎప్పుడూ అమలుపర్చుటకు ప్రయత్నిస్తూనే ఉంటాడు. ఆవిధముగా చేయుట ద్వారా మనకు వ్యతిరేకముగా అతడు విజయము పొందాలని ఆశిస్తాడు. అయితే యేసు ఈవిధముగా చెప్పెను. "ఒక యిల్లు తనకు తానే విరోధముగా వేరుపడిన యెడల ఆ యిల్లు నిలువ నేరదు" (మార్కు 3:25) దేవుని యొక్క కడవరి కాలము క్రైస్తవ సంఘముగా మనము కలిసి పనిచేయుట ద్వారా (ఎటువంటి విభేధములు లేకుండా) యేసును గూర్చిన దేవుని శుభవార్తను దిగ్విజయముగా ప్రకటించవచ్చును (ప్రకటన 12:17; 14:6) యోహాను 17లో వ్రాయబడిన యేసు ప్రార్ధన మనమందరము సమాధానముగా కలిసి

పనిచేయుటకు బైబిలు మనకు సహాయపడునని బోధిస్తుంది. (ప్రకటన 17:17,19) ఈ కడవరి దినములలో భూమి మీదున్న ప్రతి మనిషికి ఒక క్రైస్తవ సంఘముగా మన యొద్దనున్న ప్రత్యేక వర్తమానమును బోధించవలసి యున్నాము. అందరము కలిసి దేవుని యొద్ద నుండి వచ్చిన ఈ ప్రత్యేక వర్తమానమును ప్రజలకు బోధించాలి. మనము ఏకమనస్సుతో ఐక్యపర్చబడిన యెడల ఇక మనము దేనికిని భయపడనవసరము లేదు. (ఫిలిప్పీ 1:28) సాతానుడు ఓడింపబడినవాడు, అపజయము పొందినవాడు. సిలువ యొద్ద యేసు సాతానుని ఓడించెను. మన విశ్వాసము నిమిత్తము మరణించినపుడు దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపువాడు ఎవ్వడూ ఉండడు లేక ఏమియు మనలను దేవుని ప్రేమ నుండి వేరు చేయలేదు. (రోమా 8:36–39; 1పేతురు 3:13) బైబిలు సత్యము వ్యాప్తి చెందకుండా సాతానుడు ఆపలేడు.

**ఈ బైబిలు వాక్యాలను చదువుడి. మత్తయి 10:38; అపో.కా. 14:22; రోమా 8:17; మరియు 2తిమోతి 3:12. ఏ అంశమును గూర్చి ఈ వాక్యాలన్నియు మాట్లాడుచున్నవి?**

ఈ భూమి పాపముతో నిండియున్నది. యోబు వంటి ఉన్నతమైనట్టి మంచి వారికి కూడా జీవితములో ఎన్నో కష్టాలు ఎదుర్కొనాల్సి యున్నది. యోబు ఒక పరిశుద్ధుడు. యోబును గూర్చి బైబిలు ఈవిధముగా సాక్ష్యమిస్తుంది. "ఊజు దేశమునందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యదార్ధవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు (యోబు 1:1). అయితే అకస్మాత్తుగా ఒక్క రాత్రిలో గొప్ప విపత్తు. యోబుకు మరియు అతని కుటుంబమునకు సంభవించెను. అది చాలా ఘోరమైన విపత్తు ఈ భూమి మీద యోబుతో సహా జీవితము చాలా కష్టములతో కూడినదని ఎవరు గ్రహించలేరు. ఎప్పుడు మీ జీవితాలలో చెడు సంభవిస్తుందో ఎవరికి తెలుసు? ఏదో ఒక రీతిలో ఈ భూమిమీద ప్రతి ఒక్కరు శ్రమపడవలసిందే. చివరికి ఈ లోక సంబంధమైన విషయాల కొరకు కాకుండా యేసు కొరకు శ్రమపడుట మనకు మేలగును.

**క్రైస్తవులముగా మనము ఎదుర్కొనే శ్రమలకు సంబంధించి ఎట్టి నిరీక్షణ ఉన్నది?**

**శుక్రవారం** **జనవరి 16**

## అదనపు అధ్యయనము

"క్రైస్తవ సంఘ చరిత్రలో ఆరంభ సమయములో వేర్వేరు వరములు విస్తారముగా అనుగ్రహింపబడెను. అంత విస్తారముగా మరెన్నడును అనుగ్రహింపబడలేదు. నూతన నిబంధన కాలములో సంఘము ఐక్యపర్చబడి, సమాధానముతో కలిసి పనిచేయుటకు పరిశుద్ధాత్మ వరములు ఎన్నో అవసరమైయుండెను. ఆనాటి అవసరములను బట్టి వరములు అనుగ్రహింపబడెను. నేటి క్రైస్తవ సంఘము ఐకమత్యముతో సమాధానము కలిగి పనిచేయుటకు పూర్వము అనుగ్రహింపబడిన వరములు నేడు మనకు కూడా అవసరమైయున్నవి. దేవుని యొక్క ప్రణాళిక ప్రకారము కడవరి కాలములో ఉన్న సంఘ సభ్యులు

ఒకరితో ఒకరు జత చేయబడి, ఐకమత్యముతో కలిసి పనిచేయవలసి యున్నదని బైబిలు స్పష్టముగా బోధిస్తుంది. యేసు రెండవసారి తిరిగి వచ్చే సమయములో సంఘ నాయకులు ఒకరితో ఒకరు ఏకీభవించుచు కలిసి పనిచేయుదురనే వాగ్దానములను మనకు బైబిలు సూచిస్తుంది. కడవరి దినములలో జ్ఞానులైన దేవుని ప్రజలు సరియైన అవగాహనను కలిగి యుంటారు. అంతట దేవుని సంఘము సమాధానముతో అందరు కలిసియుందురు. మనము అన్ని విషయాలను క్రమముగా అర్ధము చేసుకొనినయెడల అప్పుడు మనలో ఒకరి నొకరు కలిసి పనిచేయుటకు మార్గములను కనుగొందుము. సంఘములలో పరిపూర్ణ సమాధానము వచ్చు వరకు మనము వేచియుండాలి. మన మధ్య ఉండవలసిన ఐకమత్యము, ఏకమనస్సు, సమాధానము ఇప్పుడు లేదు. అట్టిది భవిష్యత్తులో రానైయున్నది. అందుచేత పరిపూర్ణముగా ఐక్యపర్చబడే వరకు దేవుడు మనకు అనుగ్రహించిన ఆత్మవరములతో మనము ఐక్యపర్చబడే వరకు నిరంతరము పనిచేయవలసి యున్నాము"– ఆర్ ఎఫ్ కాట్రిల్ ఉపోద్ఘాతము –ఎలెన్ జి వైట్, తొలి వ్రాతలు పుట 140.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మనందరము కలిసి పనిచేయు నిమిత్తము అవసరమైన సమాధాన వాతావరణము సంఘములో ఉండునట్లు మన హృదయములు పరిశుద్ధాత్మతో నేడు నింపబడుటకు సంఘములో ఏమి సంభవించవలసి యున్నది? ఎలెన్ జివైట్ వ్రాతల ద్వారా దేవుడు తన సంఘమునకు హెచ్చరికలు, సలహాలు ఇస్తున్నాడు. ఈ సలహాలు పాటించుట ద్వారా సంఘములో సమాధానము మరియు అందరూ కలిసి పనిచేయుట ఏవిధముగా సంభవించును?
2. పౌలు మరియు మరణించిన ఇతర క్రైస్తవులు వీరందరు నేరుగా పరలోకమునకు చేరుకొని యేసుతో గడుపుచున్నారని నమ్మే ఒక స్నేహితుడు మీకున్నాడనుకోండి. ఈ స్నేహితునికి మరణమును గూర్చిన బోధను నీవెట్లు బోధించెదవు?
3. ఈ లోకములో జీవిస్తున్న ప్రజలందరు ఎందుకు శ్రమలను ఎదుర్కొనుచున్నారు? ప్రపంచ వ్యాప్తముగా మంచి చెడుల మధ్య జరుగుచున్న మహా సంఘర్షణను అర్థము చేసుకొనుట ద్వారా ఈ ప్రశ్నకు జవాబు ఎట్లు లభించును? లేక జవాబును కనుగొనుటకు ఎట్లు సహాయపడును? యేసును సిలువ మీద చూచినపుడు మన యెడల దేవునికున్న ప్రేమకు ఒక మంచి ఉదాహరణను చూడగలము. ఈ ఉదాహరణ ఎదురయ్యే శ్రమలకు ఏవిధముగా మనకు సహాయపడును? కష్ట సమయాలలో ఎందువలన మన నమ్మకమును దేవునిపై పెట్టుకొనుటకు నేర్చుకొనవలెను?

❋✶❋